


రాజ్యం పిక్చర్సు
వారి
నర్తనశాల
ప్రొడ్యూసర్స్: శ్రీధరరావు, రాజ్యం
డైరెక్షన్: కె. కామేశ్వరరావు

నటీనటులు :

శ్రీ యన్. టి. రామారావు, శ్రీమతి సావిత్రి, యస్. వి. రంగారావు, రేలంగి, కుమారి విజయలక్ష్మి, శ్రీమతి సంధ్య, శ్రీమతి పద్మిని ప్రియదర్శిని.

శ్రీ దండమూడి రాజగోపాల్	శ్రీ బాలకృష్ణ	శ్రీ కె. సత్యనారాయణ	శ్రీ కాంతారావు (నెల్లూరు)
,, ముక్కామల	,, రామకోటి	,, నారాయణస్వామి	,, అజాద్
,, మిక్కిలినేని	,, బొడ్డపాటి	,, రామరాజు	,, శాండో కృష్ణన్
,, శోభన్‌బాబు	,, వంగర	,, మల్లాది సత్యనారాయణ	,, పొదిలి కృష్ణమూర్తి
,, ధూళిపాళ	,, సీతారామ్	,, వేమూరి రామయ్య	,, లొల్లా సూర్యనారాయణ
,, ప్రభాకరరెడ్డి	,, యం. పుండరీకాక్షం	,, అల్లు రామలింగయ్య	,, నాగరాజు

శ్రీ గోపాలరాజు

గెస్టు ఆర్టిస్టులు :

శ్రీమతి కాంచనమాల	శ్రీమతి సూర్యకాంతం
శ్రీ టి. కాంతారావు	శ్రీమతి లక్ష్మిరాజ్యం

నర్తనశాల - కథా సంగ్రహము

అరణ్యవాసం ముగించిన పాండవులు అజ్ఞాతవాసాన్ని విరాట నగరంలో ముగించాలని నిశ్చయించుకుని, పుర ప్రాంతంలో ఉన్న జమ్మిచెట్టుమీద తమ తమ ఆయుధాలను భద్రపరచి, అజ్ఞాత వాసానికి అనుకూలమైన రూపాలను ధర్మదేవతానుగ్రహంతో పొంది, మారుపేరులతో వెళతారు; ద్రౌపది సైరంధ్రిగా, సుదేష్ణ అంతఃపురం చేరుతుంది. యతి రూపంలో ధర్మరాజు, వంటలవాడుగా భీముడు, నాట్యాచార్యుడుగా అర్జునుడు, అశ్వగోపాలురుగా నకుల సహదేవులు విరాటుని కొలువులోచేరి సేవ చేస్తుంటారు.

అజ్ఞాతవాసాన్ని భంగం చేయదలచిన కౌరవులు, పాండవులకు ఆశ్రయం యివ్వరాదనీ, జాడ తెలిస్తే అప్పగించమనీ నానా రాజులకు శ్రీముఖాలు పంపించి, జీమూత మల్లుని భీముని జాడ తీయటానికి పంపుతారు; దుశ్శాసనుడు ద్వారకా నగరానికి వెళతాడు. ద్వారకలో అతని దుశ్చింతను గ్రహించిన అభిమన్యుడు తండ్రులకా విషయం నివేదించి హెచ్చరించాలని మారువేషంలో బయలు దేరుతాడు.

నదిలో నౌకా విహారం చేస్తూ ప్రమాదం పాలైన విరాట రాకుమారి ఉత్తరను అభిమన్యుడు రక్షిస్తాడు. రాకుమారుడు ఉత్తరుడు సత్కారం పొందమని ఆ ఉపకారిని మందిరానికి ఆహ్వానిస్తే అదను చూచుకుని వస్తానని నిరాకరిస్తాడు. కాని - ఉత్తరాభిమన్యులు మాత్రం అనురాగ బద్ధులవుతారు.

ఒకనాడు ధర్మరాజు విరటుని కొలువులో ధర్మనిర్ణయం చేస్తుండగా, జీమూతమల్లుడు మల్లయుద్ధానికి సవాలుచేస్తున్న వార్తను ఉత్తరుడు మహారాజుకు నివేదిస్తాడు. మల్లయుద్ధంలో మత్స్యదేశపు మల్లుల నందరినీ ఓడించిన జీమూతుని భీముడు సంహరిస్తాడు. అతని అనుచరులను నకుల సహదేవులు హతమారుస్తారు:

ఇప్పటికీ బెడద తప్పిందని పాండవులు తెప్పరిల్లుకుంటూ వుండగా, విరాటుని బావమరది కీచకుడు, విరాట నగరానికి వస్తాడు. తోబుట్టువు సుదేష్ణ మందిరంలో సైరంధ్రిని చూచి మోహిస్తాడు. అక్కగారివల్ల విన్నవివరాలు, భీమసేనుని అడుగుతాడు. ఆతడు ఆ సాహసం వద్దని హెచ్చరిస్తాడు. కాని, ఒంటరిగా సైరంధ్రిని కలుసుకొని కీచకుడు సామదానోపాయాలతో తన ముచ్చట తీర్చమని కోరుతాడు. ఆమె హితవు చెప్పి వెళ్లిపోతుంది. మహారాణి మందిరానికి వచ్చి తన మందిరానికి ఆమెను పంపించ మంటాడు. మహారాణి హితబోధను పెడచెవిని పెట్టి, పంపించకపోతే మత్స్యరాజ్యం మట్టిపాలు చేస్తానని బెదిరిస్తాడు.

సైరంధ్రి అర్జునుని ధైర్య వాక్యాలతో మనసు దిటవు పరచుకొని, మహారాణి మందిరానికి వెళుతుంది. మహారాణి విధిలేక సైరంధ్రిని మద్యంకోసం తమ్ముడి మందిరానికి పంపుతుంది. తన మందిరానికి వచ్చిన సైరంధ్రిని కీచకుడు బలాత్కరించబోగా ఆమె తప్పించుకొని విరాటుని కొలువులోనికి వెళుతుంది. కీచకుడు వెంటాడి,

రాజసముఖంలో ఆమెను అవమానించి, తన ముద్దు తీర్చకపోతే బలాత్కరిస్తానని బెదరించి పోతాడు.

ద్రౌపది భీముణ్ణి వంటసాలలో నిష్ఠూరాలాడుతుంది. రెచ్చగొట్టుతుంది. ఆ సమయానికి అర్జునుడు వచ్చి. నర్తనశాలకు కీచకుణ్ణి రప్పించి రహస్యంగా చంపమని సలహా యిస్తాడు. ద్రౌపది తిరిగి కీచకుడు కల్సుకొన్నపుడు. లేనివలపు నటించి. ఒంటరిగా నర్తనశాలకు రమ్మంటుంది. ఆ మాటలు నమ్మి కీచకుడు అర్ధరాత్రి నర్తనశాలకు రాగా, భీముడు కీచకునితో తలపడి చంపుతాడు.


ఆ కోపంతో కీచకుని తమ్ములు ద్రౌపదిని సజీవంగా తమ అన్నగారి శవంతో దహనం చేయాలని శ్మశానానికి తీసుకు వెళతారు. గంధర్వ రూపంతో భీముడు సాక్షాత్కరించి వారలందరినీ చంపుతాడు. దానితో పట్టణమంతా అట్టుడికినట్టు ఉడికిపోయి ఆ గంధర్వుల కథలు చెప్పుకుంటారు. ఆమాటలు విన్న అభిమన్యుడు ఆ పంచభర్తృక, ఆ గంధర్వులు ద్రౌపదీ పాండవులేనని అనుమానించి రాజోద్యానానికివస్తాడు. అక్కడ ద్రౌపది తారసిల్లగా నిజం చెప్పమని నిర్బంధం చేస్తాడు. అంతలో అర్జునుడు వచ్చి అభిమన్యునికి నయానా భయానా నచ్చచెప్పి ద్వారకానగరానికి పంపించివేస్తాడు.

హస్తినాపురంలో కౌరవులు కీచకుని దుర్మరణ వార్త విని, ఆతనిని చంపినవాడు భీమసేనుడేనని నిశ్చయించుకుంటారు. విరాటుని గోవులను పడితే వారు బయటకు వస్తారని. వారి నియమం భంగమవుతుందని తేల్చుకొంటారు. దక్షిణాన సుశర్మ. ఉత్తరాన కురువీరులందరితో రారాజు గోగ్రహణం చేయాలని బయలుదేరుతారు.


సుశర్మ దక్షిణ గోగ్రహణం చేసిన వార్తవిని విరాటుడు. పాండవులతో (అర్జునుడు వినా) గోవులను విడిపించటానికి వెళతాడు. ఉత్తరుడొక్కడే అంతఃపురంలో వుంటాడు. అప్పుడు ఉత్తర గోగ్రహణవార్త వస్తుంది. ఎక్కడా మగవారు సారథ్యానికి లేనందున బృహన్నల రూపంలోవున్న అర్జునుని రథసారథ్యానికి తీసుకొని. ప్రగల్భాలు పలుకుతూ ఉత్తర కుమారుడు కురుసేన మీదికి వెళతాడు. ఆ సైన్యం చూడగానే ఉత్తరుడికి భయంపుడుతుంది. అర్జునుడు ధైర్యం చెప్పి. శమీవృక్షం మీది గాండీవం తీసుకొని కౌరవులమీదికి రథం నడిపిస్తాడు ఉత్తరునిచేత.

కౌరవులు తమ పన్నాగం నెగ్గిందని సంతోషిస్తారు. భీష్ముడు అజ్ఞాతవాసం అయిపోయిందని పొందు పొసగే మార్గం యోచించమని రారాజుకు చెబుతాడు. అతడు వినక కయ్యానికే కాలుదువ్వుతాడు. ఆయుద్ధంలో ఏకైక వీరుడైన అర్జునుడు దుర్యోధనాది కురువీరులను జయించి. కురు వృద్ధులను సైన్యాన్ని సమ్మోహనాస్త్రంతో నిద్రపుచ్చి. గోవులు మళ్లించుకు వెళతాడు. కౌరవులు ప్రాణాలతో వదలినందుకు సంతోషం. సిగ్గుపడుతూ హస్తినాపురానికి కదలుతారు.

ఉత్తరుని వల్ల. ఈ మహావిజయం కలిగించింది తమ కొలువులో నాట్యాచార్యుడుగా ఉన్న అర్జునుడేనని. అర్జునునివల్ల మిగతా పాండవులూ. ద్రౌపదీ వివరాలు తెల్సుకొని. కృతజ్ఞతా చిహ్నంగా. విరాటుడు తన కూతురు ఉత్తరను మీయింటి కోడల్ని చేసుకోమని పాండవులను అర్థిస్తాడు. అంతలో సుభద్రాభిమన్యులతో శ్రీ కృష్ణుడు వచ్చి వివాహం జరిపిస్తాడు.



అర్జునునకు ఇంద్రుడు అర్ధాసనమిచ్చి గౌరవించుట



ఉత్తరకు బృహన్నల నాట్యము నేర్పుట

స్వాగతగీతం - 1

పాడినది : కోరస్ రచన : సముద్రాల

అప్సరలు

విజయీ భవా ! విజయా !
జయ పాండురాజ తనయా !
శివదయా లబ్ధ ఫల పాశుపతా !
జయహో ! జయహో ! జయహో !

ఊర్వశి నృత్యం - 2

పాడినది : జానకి రచన : సముద్రాల

ఊర్వశి

ప॥ నరవరా ! ఓ కురువరా !
వీరుల నీకు సరీ లేరనీ !
సరసులలో జాణవనీ !
విన్నారా ! కన్నారా ! కనులారా ! ॥నరవరా॥

చ॥ సురపతీ నెదిరించి రణానా !
పశుపతీ మురిపించి బలానా !
సాటిలేని వీరుం డన్నాయశమునుగన్నా !
అర్జున ఫల్గుణ పార్థ కిరీటీ, బిరుదు
గొన్న విజయా ॥నరవరా॥

నినుగనీ తలపూచే ఉలూచీ
కొనుమనీ చెయిసాచె సుభద్రా
నీదూ వన్నె చిన్నెగన్నా చెలువల మిన్నా
అలరుల విలుతుని ములుకుల గురియై
వలపులమ్ము కొనురా ॥నరవరా॥

ఊర్వశి పద్యం - 3

పాడినది : సుశీల రచన : సముద్రాల

అన్న యిల్లాలు తమ్ముని కమ్మగాదె !
ఎటుల పాంచాలి పొందిచ్చగించి తీవు !
తాళి ఎఱుగని నేనెట్టి తల్లినయ్యా !
వావి వరుసలు తలపగా వలదు విజయా !

అర్జునుని పద్యం - 4

పాడినది : ఘంటసాల రచన : సముద్రాల

ఆడితప్పని మాయమ్మ అభిమతాన !
సత్యమెఱిగిన వ్యాసుని శాసనాన !
పడతికి ఈశ్వరుడొసగిన వరబలాన !
నడచుచున్నట్టి ధర్మబంధమది వనితా !

ద్రౌపది పాట – 5

పాడినది : సుశీల   రచన : సముద్రాల

ప॥ జననీ శివకామినీ !
జయ శుభకారిణీ : విజయరూపిణీ !   ॥జననీ॥

చ॥ అమ్మవు నీవే అఖిలజగాలకు !
అమ్మలగన్న అమ్మవు నీవే !
నీ చరణములే నమ్మితినమ్మా !
శరణము కోరితి అమ్మా ! భవానీ !   ॥జననీ॥
నీ దరినున్నా తొలగు భయాలూ !
నీ దయలున్నా కలుగు జయాలూ !
నిరతము మాకూ నీడగ నిలచీ !
జయము నీయవే అమ్మా-భవానీ !   ॥జననీ॥

ఉత్తర నృత్యం – 6

పాడినది : ఘంటసాల, జానకి   రచన : సముద్రాల

బృహన్నల : జయగణనాయక విఘ్నవినాయక
భయహర శుభకర గజముఖ గణపతి
ఉత్తర : భయహర శుభకర గజముఖ గణపతి
బృహన్నల : ఝు ఝు ఝుక్కుట నుతరికు ఝుం
కిణ్ణం తధిక్కు తధిక్కు తా
మూషికవాహన త్రిభువన పూజిత
ఉత్తర : మూషిక వాహన త్రిభువన పూజిత
గణపతి వినుతి చేసెద వినుమా
బృహన్నల : ఆడినదీ గిరిరాజ సుతా
నటరాజు మదీ రంజిలగా
ఉత్తర : ఆడినదీ గిరిరాజ సుతా
నటరాజు మదీ రంజిలగా
బృహన్నల : స్వరగతులా జతులా సరిజోడుగ
ఉత్తర : పా, సా, పా, ద, ప, మ గ, రి, స, ని
బృహన్నల : తా, ధీం. తా తకుం, దరిత, కిట
ఇరువురు : స్వరగతులా జతులా సరిజోడుగ
చరణ కింకిణులు ఘల్లనగా
ఆడినదీ గిరిరాజ సుతా నటరాజు మదీ రంజిలగా
బృహన్నల : నారదుడూ కలగానము సేయా,
ఉత్తర : శారదహాయిగ వీణను మీటా
బృహన్నల : భృంగీశుడూ ....
భృంగీశుడూ లయరీతులు గొలుప
ఉత్తర : భృంగీశుడూ లయరీతులు గొలుప
బృహన్నల : భరతుడు తాతై యని కొనగోలు పలుకగా !
తఝుం తకఝుం తకిట తకఝుం ఝుం ఝణు త ధిమి
తత్తోం కిటతక తరికిటతా
తత్తోం కిటతక తరికిటతా
తత్తోం కిటతక తరికిటతా

ఇరువురు : ఆడినదీ గిరిరాజసుతా
నటరాజమదీ రంజిలగా

ఉత్తర మరియు చెలికత్తెల పాట - 7

పాడినది : సుశీల మరియు కోరస్ : రచన : కొసరాజు

చెలికత్తెలు : సరసాలు ఉలికింప మురిపాలు పులకింప
సయ్యాట లాడేములే ఓ వయ్యారి మొగ్గ
సయ్యాట లాడేములే

ఉత్తర : చల్లని గాలిలో జాజులు పూచెనే
మనసూ పొంగి పోయి మల్లియ నవ్వెనే
రావెచెలీ : నవ్వరావె చెలీ: రాకపోతే వెలీ :

చెలికత్తెలు : వగలింక చాలించవే ఓ వయ్యారి మొగ్గ
నగుమోము చూపించవే ॥సరసాలు॥

ఉత్తర : ఊగే కెరటాలు ఊయెల లాయెనే
తీయని ఊహలు పరుగులు తీయునే
ఏమేచెలి నమ్మవేమేచెలి ఏలనే ఈచలీ

చెలికత్తెలు : అనిమంచి శకునాలులే ఓ వయ్యారి మొగ్గ
అనుకున్న పెళ్ళౌనులే ॥

ఉత్తర నృత్యం - 8

పాడినది : బాల మురళీకృష్ణ మరియు రచన : సముద్రాల
లత (బెంగుళూరు)

బృహన్నల : ఆ....ఆ....ఆ....సలలితరాగ సుధారససారం

బృహన్నల :
ఉత్తర : సలలితరాగ సుధారస సారం

బృహన్నల : సర్వకళామయ నాట్య విలాసం
ఇరువురు : సర్వకళామయ నాట్య విలాసం
సలలిత రాగ సుధారససారం

బృహన్నల : మంజుల సౌరభ సుమ కుంజములా
ఇరువురు : మంజుల సౌరభ సుమకుంజములా


బృహన్నల : రంజిలు మధుకర మృదు ఝుంకారం
ఇరువురు : రంజిలు మధుకర మృదు ఝుంకారం
సలలిత రాగ సుధారస సారం
సర్వకళామయ నాట్యవిలాసం

బృహన్నల : కల్పనలో ఊహించిన హొయలు
ఇరువురు : కల్పనలో ఊహించిన హొయలు


బృహన్నల : శిల్పమనోహర రూపమునొంది
ఇరువురు : శిల్పమనోహర రూపమునొంది

బృహన్నల : పదకరణములా మృదుభంగిమలా
ఇరువురు : పదకరణములా మృదుభంగిమలా
ముదమారలయమీరు నటనాల సాగే
సలలిత రాగ సుధారస సారం

బృహన్నల : ఝణన ఝణన ఝణ నూపురనాదం



కీచకుని సంహరించుటకు బృహన్నల ఉపాయము బోధించుట



సైరంధ్రిని కీచకుడు కామించి బలాత్కారించబోవుట

ఇరువురు : ఝణన ఝణన ఝణ నూపుర నాదం
బృహన్నల : భువిలో దివిలో రవళింపగా
ఇరువురు : భువిలో దివిలో రవళింపగా
బృహన్నల : నాట్యము సలిపే నటరాయని
ఇరువురు : నాట్యము సలిపే నటరాయని ఆనంద లీలా వినోదమే
సలలితరాగ సుధారససారం
సర్వకళామయ నాట్య విలాసం
బృహన్నల : సలలితరాగ సుధారససారం

ద్రౌపది పాట - 9

పాడినది : సుశీల రచన : సముద్రాల

ప॥ సఖియా వివరించవే
వగలెఱిగిన చెలునికి నా కథా ।
సఖియా వివరించవే॥

చ॥ నిన్నుజూచి కనులు చెదరి
కన్నెమనసు కానుకజేసి ।
మరువలేక మనసు రాక
విరహాన చెలి కాన వేగేననీ ॥సఖియా॥
మల్లెపూలా మనసు దోచి
పిల్లగాలి వీచేవేళ ।
చలువరేని వెలుగులోనా
సరసాల సరదాలు తీరేననీ ॥సఖియా॥

పాడినది : ఘంటసాల, సుశీల రచన : శ్రీ శ్రీ

ప॥ అభిమన్యుడు : ఎవరికోసం ఈ మందహాసం
ఒక పరి వివరించవే సొగసరీ॥
ఉత్తర : చెలిమికోసం చెలి మందహాసం
ఏమని వివరింతునో గడుసరీ॥

చ॥ అభిమన్యుడు : వలపులు చిలికే వగలాడిచూపు
పిలువక పిలిచీ విరహాలరేపు
ఉత్తర : ఎదలో మెదలే చెలికాని రూపు
ఏవో తెలియని భావాలరేపు
ఇరువురు : ఈ నయగారం; ప్రేమసరాగం
అందించు అందరాని సంబరాలే ॥ఎవరికోసం॥
అభిమన్యుడు : పరుగులు తీసే జవరాలి వయసు
మెరుపై మెరసి మరపించుమనసు
ఉత్తర : ప్రణయము చిందే సరసాల చందం
ఇరువురి నొకటిగ పెనవేయు బంధం
ఇరువురు : ఈ వయ్యారం, ఈ సింగారం
చిందించు చిన్నిచిన్ని వన్నెలెన్నో ॥ఎవరికోసం॥

ద్రౌపది శ్లోకం – 11

పాడినది : సుశీల మూలం : శ్రీ కృష్ణ కర్ణామృతం

శ్లోకం : హే గోపాలక హే కృపాజలనిధే
హేసింధు కన్యాపతే
హే కంసాంతక, హే గజేంద్రకరుణా
పారీణ హే మాధవా
హే రామానుజ హే జగత్త్రియ గురో
హే పుండరీ కాక్ష మాం
హే గోపీ జననాధ పాలయపరం
జానామీ నత్వాం వినా

ద్రౌపది పద్యం – 12

పాడినది : సుశీల మూలం : భారతం

శా॥ దుర్వారోద్యమ బాహు విక్రమ
రసాస్తోక ప్రతాప స్ఫుర
ద్గర్వాంధ ప్రతివీర నిర్మధన
విద్యాపారగుల్ మత్పతుల్
గీర్వాణాకృతులేవురిప్డు నిను
దోర్లీలన్ వెసంగిట్టి గం
ధర్వుల్ మానము ప్రాణమున్ గొనుట
తథ్యం బెమ్మెయిన్ కీచకా

బృహన్నల పద్యం – 13


పాడినది : ఘంటసాల మూలం : భారతం

సీ॥ ఎవ్వాని వాకిట ఇభమద పంకంబు
రాజభూషణ రజోరాజినడగు
ఎవ్వాని చారిత్ర మెల్లలోకములకు
నొజ్జయై వినయంబు నొఱపు గఱపు
ఎవ్వాని కడకంట నివ్వటిల్లెడుచూడ్కి
మానిత సంపదలీనుచుండు
ఎవ్వాని గుణలత లేడు వారాసుల
కడపటి కొండపై కలయ బ్రాకు
తే॥ అతడు భూరిప్రతాప మహాప్రదీప
దూర విఘటిత గర్వాంధకార. వైరి
వీరకోటీరమణి ఘృణి వేష్టితాంఘ్రి
తలుడు కేవల మర్త్యుడె ధర్మసుతుడు

ద్రౌపది పాట – 14

పాడినది : సుశీల : రచన : సముద్రాల

ప॥ దరికి రాబోకు రాబోకు రాజా ఓ తేటిరాజా వెర్రిరాజా
చ॥ మగువ మనసూ కానగలేవో
తగని మారాలు మానగ లేవో నీకీనాడే మంగళమవురా
ఆశా – ఫలించీ – తరించేవులే ॥దరికిరాబోకు॥



భీముని సైరంధ్రిగా భావించి
కీచకుడు ప్రేమసల్లాపములు గావించుట



కౌరవులు ఉత్తర గోగ్రహణమునకు బయలుదేరుట

మరుని శరాలా తెలివి మాలీ పరువుపోనాడి చేరగరాకు
నీవేనాడూ కననీ-వినని శాంతీ సుఖాలా తేలేవులే
॥దరికిరాబోకు

నేపథ్యగీతం - 15

పాడినది : లత (బెంగుళూరు) రచన : సముద్రాల

ప॥ శీలవతీ నీ గతీ ఈ విధిగా మారెనా
అడుగడుగున గడువా రానీ ఆపద లెదురాయెనా

చ॥ అంతటి పాంచాల రాజు అబ్బురాల కూతురవై
భరత వంశ భూషణుడైనా పాండురాజు కోడలివై
॥శీలవతీ॥

జగ జగాలు గెలువగ జాలు వ-ంఖు ుతుల యిల్లాలు
కీచకులా చేతుల చిక్కి దిక్కుమాలి నశించేనా ॥శీలవతీ॥
అరివీర భయంకరు లౌ గంధర్వ కుమారులారా
అవలీలగ కీచకుని హతమార్చిన వీరులారా
పాండవ కులరాజ్యలక్ష్మి పాటును కనలేరా
పాలింపగ రారా రారా॥

బృహన్నల పద్యం - 16

పాడినది : ఘంటసాల మూలం : భారతం

సీ॥ కాంచన మయ వేదికా కనత్కేతనోజ్జ్వల
విభ్రమమువాడు కలశజుండు
సింహలాంగూల భూషిత నభోభాగ
కేతు ప్రేంఖణమువాడు ద్రోణసుతుడు
కనక గోవృషసాంద్ర కాంతి పరిస్ఫుట
ధ్వజ సముల్లాసంబువాడు కృపుడు
లలితకంబు ప్రభాకలిత పతాకా
విహారంబువాడు రాధాత్మజుండు

తే॥ మణిమయోరగ రుచి జాల మహితమైన
పడగవాడు కురుక్షితిపతి మహోగ్ర
శిఖరఘన తాళతరువగు సిడమువాడు
సురనదీ సూనుడు ఏర్పడ జూచికొనుము

ఉత్తరకుమారుని పద్యం - 17

పాడినది : మాధవపెద్ది సత్యం : మూలం : భారతం

ఉ॥ కౌరవసేన జూచి వణకన్ తొడగెన్
మది గోన మేను నీ
వూరక పోవుచున్కి యిది ఒప్పునే
యిప్పటి భంగి జూచిన
స్వైరల నేను మార్కొనమి నిశ్చయము
అట్లగుటన్ రయంబునన్
తేరు మరల్పు ప్రాణములు తీపన మున్
వినవే బృహన్నలా

ద్రోణుని పద్యం - 18

పాడినది : మాధవపెద్ది సత్యం : మూలం : భారతం

శా॥ సింగం బాకటితో గుహాంతరమునన్ చేడ్పాటు మైనుండి మా
తంగ స్ఫూర్జితయూధ దర్శన సముద్యత్క్రోధమై వచ్చునో
జం. గాంతార నివాస ఖిన్నమతిన్ అస్మత్సేనపై వీడే. వ
చ్చెన్, గుంతీసుత మధ్యముండు సమరస్థేమాభి రామాకృతిన్

భీష్ముని పద్యం - 19

పాడినది : మాధవపెద్ది సత్యం మూలం : భారతం

ఉ॥ వచ్చినవాడు ఫల్గుణుడు అవశ్యము గెల్తుమనంగరాదు. రా
లచ్చికినై పెనంగిన బలంబులు రెండును గెల్వ నేర్చునే
హెచ్చగు. కుందగున్ తొడరువెల్ల విధంబులకోర్చుట. అట్లుగాక
యిచ్చదలంచి, ఒక్కమెయి, యిత్తఱి పొందగుచేతయున్ తగున్

అర్జునుని పద్యం - 20

పాడినది : ఘంటసాల రచన : సముద్రాల

ఉ॥ ప్రేలితి వెన్నొమార్లు కురువృద్ధుల ముందర నే నొకండనే
చాలుదు అర్జునున్ గెలువ సంగర మందని నీదుశస్త్ర వి
ద్యా లవదుర్వి దగ్ధత బయల్పడు కాలము దాపురించె. నిన్
కాలుని ప్రోలి కంపెదను కర్ణ రణాంగణమందు నిల్వుమా

కర్ణుని పద్యం - 21

పాడినది : మాధవపెద్ది సత్యం రచన : సముద్రాల

ఉ॥ పోటుమగండు నా బుగిలిపోయిన వింటిని చేతబట్టి ఆ
ర్భాటము మీరగా పిరికిపందల కొందర గెల్చితంట ఈ
నాటికి నీదునేర్పు కదనమ్మునగాంచు దినమ్ము వచ్చె నీ
బూటకమంతయున్ తెలిసిపోవును నేటితో రమ్ముఫల్గుణా।

అర్జునుని పద్యం - 22

పాడినది : ఘంటసాల మూలం : భారతం

సీ॥ ఏనుంగు నెక్కి. పెక్కేనుంగు లిరుగడ రా
పురవీధుల గ్రాలగలదె
మణిమయంబైన భూషణజాలముల నొప్పి
యొడ్డోలగంబున నుండగలదె
కర్పూరచందన కస్తూరి కాదుల నింపు
సొంపార భోగింపగలదె
అతి మనోహరలగు చతురాంగనల తోడి
సంగతి వేడ్కలు సలుపగలదె

తే॥ కయ్యమున ఓడిపోయిన కౌరవేంద్ర
వినుము నాబుద్ధి మరలి, యీతనువువిడచి
సుగతి వడయుము తొల్లింటి చూఅగలదె
జూద మిచ్చట నాడంగరాదు సుమ్ము.



ఉత్తర కుమారునకు బృహన్నల సారథ్యము వహించుట



అర్జునుడు కౌరవులపై సమ్మోహనాస్త్రము ప్రయోగించుట

సాంకేతిక నిపుణులు :

మాటలు : సముద్రాల
పాటలు : సముద్రాల, శ్రీ శ్రీ. కొసరాజు
కెమేరా : ఎం. ఎ. రహిమన్
సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి
కళ : టి. వి. యస్. శర్మ
నృత్యం : వెంపటి సత్యం
కూర్పు : వీరప్ప
దుస్తులు : అచ్యుతరావు
స్టిల్స్ : సత్యం (జై హింద్ స్టూడియో)
మేకప్ : హరిబాబు, పీతాంబరం. భక్తవత్సలం. నాగేశ్వరరావు, వీరరాజు
రికార్డింగ్ అండ్ రీ రికార్డింగ్ : కోటేశ్వరరావు (భరణి)
పబ్లిసిటీ : స్టూడియో శర్మ టి. వి. ఎస్.
నేపథ్యం : ఘంటసాల, మాధవపెద్ది సత్యం బాలమురళీకృష్ణ. సుశీల, జానకి, లత (బెంగుళూరు)
సౌండ్ రికార్డిస్టు : యస్. రామారావు.
సౌండ్ అసిస్టెంట్స్ : రామచంద్రన్, భూపతి. కందస్వామి చిట్టిబాబు
సెట్టింగ్స్ : ఎన్. కృష్ణన్. చిట్టిబాబు
స్టూడియో ప్రోగ్రామ్స్ : ఎ. సుందరాజన్. వి. సుబ్బయ్య ఎన్. ఎస్. నాగప్పన్

Recorded on : R. C. A. and WESTREX Sound System

సహాయకులు :

అసోసియేట్ దర్శకుడు : గురుదేవ్
ఆపరేటివ్ కెమేరామెన్ : వి. జనార్దనరావు సాంబశివరావు
కెమేరా : సెల్వరాజ్ అండ్ బాబు
సంగీతం : నాగరాజన్ అండ్ బాబ్జి
కూర్పు : నరసింహులు
కళ : సోమ్‌నాథ్
మేకప్ : వేణు
దుస్తులు : బాషా. సుబ్బారావు. సైదులు చిట్టి
ప్రొసెసింగ్ : రంగనాథన్ (విజయా లేబరేటరి)
స్టూడియో : వాహిని. భరణి (కెస్పీస్ ఎ. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్)
ఆఫీసు మేనేజరు : ఎస్. వి. సత్యనారాయణ
ప్రొడక్షన్ మేనేజరు : యస్. ప్రసాద్
సహాయ దర్శకులు : రామ్‌గోపాల్, రావి కొండలరావు
మేనేజింగ్ పార్టనర్ : సి. వి. కృష్ణమూర్తి
నిర్మాతలు : శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం
దర్శకత్వం : కమలాకర కామేశ్వరరావు, బి. ఏ.
డిస్ట్రిబ్యూటర్స్ : న వ యు గ